-అన్ని సర్వేల్లోనూ బిజెపికే మొగ్గు
-ఎగ్జిట్ పోలస్ ప్రకటించిన ఆయా సంస్థలు

# న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే

2వ పేజీలో...



-సాయంత్రం వరకు 57-శాతం పోలింగ్ నమోదు
-క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు
-ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సమా పలువురు ప్రముఖులు



# రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

2వ పేజీలో...



గాజాను స్వాధీనం చేసుకుంటాం..

# ట్రంప్ సంచలన ప్రకటన

**వాషింగ్టన్,:** పాలస్తీనాలోని గాజాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. యుద్ధ క్షేత్రం గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. 2వ పేజీలో...

# అంతుచిక్కని వ్యాధితో కోళ్లు

కుదేలవుతున్న పౌల్ట్రీ పరిశ్రమ
చికెన్ లవర్స్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక



**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05:** ఏపీలో అంతుచిక్కని వ్యాధితో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది.. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటంతో పౌల్ట్రీ పరిశ్రమ దిక్కుతోచని స్థితిలో పడింది. అంతుచిక్కని వైరస్ బారిన పడి నెలరోజుల్లోనే సుమారు 4 లక్షలకు పైగా కోళ్లు మరణించినట్లు తెలుస్తోంది. 2వ పేజీలో...

-హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి
-15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
-అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి



3వ పేజీలో...

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం



3వ పేజీలో...

పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

కేసీఆర్ పై కేడర్‌లో..

# తగ్గుతున్న విశ్వాసం..?



2వ పేజీలో...



2వ పేజీలో...

విజయవాడ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో సిట్

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05:** ఏపీలో 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు జరిగిన మద్యం అక్రమాలపై సిట్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో సిట్‌ను నియమించింది. మద్యం అమ్మకాలకు సంబంధించి సిట్‌కు అవసరమైన పూర్తి సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి. దర్యాప్తు బృందం.. సీఐడీ చీఫ్ ద్వారా ప్రతి 15రోజులకోసారి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సిట్‌లో సభ్యులుగా ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ కొల్లి శ్రీనివాస్, సీఐడీ ఏఎస్పీ శ్రీహరిబాబు, డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శివాజీని నియమించారు.

# జగన్ హయాంలో మద్యం అక్రమాలపై విచారణ

తప్పుల తడకగా

# బిసి కులగణన సర్వే



సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్

3వ పేజీలో...

# ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్

పలువురు కేంద్రమంత్రులతో భేటీ
ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై వివరణ
రాష్ట్రంలో 20లక్షల ఉదయోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం
మీడియాతో మాట్లాడుతూ లోకేశ్ వెల్లడి



2వ పేజీలో...

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05:** రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

# ఉపఎన్నికలు.. తప్పవా




3వ పేజీలో...

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05:** తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది తర్వాత పరిణామాలతో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ నేతలు పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్‌కు ముందుగా ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలు.. తర్వాత హైకోర్టును ఆశ్రయించారు.

చాణక్య స్ట్రాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది.



చాణక్య స్ట్రాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తేలిపోయింది.



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమ తించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్



అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, దిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపూర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్



మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. దిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించా. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీశారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని కోరా. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.. 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తాం అని వివరించారు. ఇకపోతే కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు. ఈ భేటీకి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, శ్రీనివాస వర్మ, లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుంద న్నారు. గత ప్రభుత్వ హైడ్రోజన్ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు. కానీ ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వం తరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళు తుందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల్లో ఇతర మతాచారాలు పాటించేవారిని తప్పించడం సాధారణమనని అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తాం. ఫీడ్ బ్యాంక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశా. ఐదేళ్ల వైకాపా పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా దెబ్బతింది. వైకాపా పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు తగ్గారు. ఐదేళ్లలో 45 లక్షల నుంచి 32 లక్షలకు పిల్లలు తగ్గిపోయారు' అని లోకేశ్ వివరించారు.

## అంతుచిక్కని వ్యాధితో కోళ్లు

మొదటిపేజీ తరువాయి...



ఉభయగోదావరి జిల్లాల్లో 450 వరకు పౌల్ట్రీలు ఉండగా, 15 రోజుల్లోనే లక్షల్లో కోళ్లు మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. ఈ వైరస్ వల్ల సగటున కోడికి రూ.300 వరకు నష్టం వస్తోందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు. కోళ్ల మరణాలకు కారణాలపై అధికారులు సైతం అంచనాకు రాలేకపోతున్నారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపామని, నివేదిక రావాల్సి ఉందని అంటున్నారు అధికారులు. అంతవరకు ఆరోగ్యంగా ఉన్న కోళ్లు అప్పటికప్పుడే కుప్పకూలి చనిపోతుండటంతో పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. పౌల్ట్రీ పరిశ్రమలో కోళ్ల మరణాలు సాధారణమే అయినప్పటికీ ఈ రేంజ్ లో మరణాలు సంభవించటం పౌల్ట్రీ రైతులను కలవరపెడుతోంది.. అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులు. రోజురోజుకీ కోళ్ల మరణాల సంఖ్య పెరుగుతుండటంతో వినియోగదారులు చికెన్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. చికెన్ కు గిరాకీ తగ్గటంతో అటు వ్యాపారులు, అంతుచిక్కని వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో పౌల్ట్రీ రైతులు సతమతం అవుతున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టి పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకోవాలని కోరుతున్నారు రైతులు.

## జగన్ హయాంలో మద్యం అక్రమాలపై విచారణ

మొదటిపేజీ తరువాయి...

సీఐడీ డీఐజీ ఆధ్వర్యంలోనే సిట్ పనిచేస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ బృందానికి పూర్తి అధికారాలు కల్పించారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు రాష్ట్రంలో మద్యం విక్రయాలకు సంబంధించి రూ.90వేల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయన్నది అభియోగం. నగదు లావాదేవీలతో పాటు హోల్ గ్రామ్‌ల వ్యవహారంలోనూ పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

# గాజాను స్వాధీనం చేసుకుంటాం..



వాషింగ్టన్,: పాలస్తీనాలోని గాజాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. యుద్ధ క్షేత్రం గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తామని, ఆర్థికంగా అభివృద్ధి చేయడం ద్వారా అక్కడి ప్రజలకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు, ఇండ్లు కల్పించవచ్చని చెప్పారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహూతో ట్రంప్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్, గాజా యుద్ధం తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. అనంతరం నెతన్యాహూ సమక్షంలోనే ట్రంప్ ఈ ప్రకటన చేశారు. యుద్ధంతో దెబ్బతిన్న గాజాను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తాం. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తే.. అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు,

మొదటిపేజీ తరువాయి...

ఇండ్లు కల్పించవచ్చు. భవిష్యత్‌లో మధ్యప్రాచ్యం పర్యటన సందర్భంగా గాజా, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాను సందర్శిస్తానని చెప్పారు. ట్రంప్ ప్రకటనపై నెతన్యాహూ స్పందిస్తూ.. గాజాపై అమెరికా అధ్యక్షుడి ప్రకటన చరిత్రను మారుస్తుందన్నారు. అయితే హమాస్ మాత్రం దీనిని తీవ్రంగా ఖండించింది. ఆయన గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని హమాస్ నేత సమీఅబు జుహ్రీ అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు సృష్టించడానికే ఈ ప్రకటన చేశారని విమర్శించారు. తమ ప్రజలు దీనిని ఎట్టిపరిస్థితుల్లో ఆమోదించరని, వారి భూమి నుంచి వారిని తరలించడమే కాకుండా.. ఈ దురాక్రమణను అడ్డుకోవాల్సి ఉందని వెల్లడించారు. కాగా, గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని పాలస్తీనీయులను తాత్కాలికంగా ఈజిప్ట్, జోర్డాన్ దేశాలకు తరలించాలని గతంలో ట్రంప్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అయితే దీనిని అరబ్ దేశాలు తిరస్కరించాయి. ఇటువంటి ఆలోచనలు ఈ ప్రాంతంలో సుస్థిరతకు ముప్పు తెస్తాయని, ఘర్షణ మరింత విస్తరించే ప్రమాదం ఉందని, ప్రజలు ప్రశాంతంగా జీవించే అవకాశాలు ఉండవని ఈజిప్ట్, జోర్డాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ దేశాలు వెల్లడించారు. మధ్య ప్రాచ్యంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌తో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు.

# కేసీఆర్ పై కేడర్ లో తగ్గుతున్న విశ్వాసం..?

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: మాటల మాంత్రికుడు కేసీ ఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానం టున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటు న్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయట కొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుం దంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారుకేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో

మొదటిపేజీ తరువాయి...

అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట. ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్‌లే పడుతున్నాయి.కొడితే తాను మామూలుగా కొట్టనన్న కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి. మరోవైపు.. కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నారు. అయినా వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.కేసీఆర్ వైఖరితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్ధకంగా మారుతుంది . అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే చిర్రుబుర్రు లాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనిఅయిపోయింది.. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలుగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.



పడుతుందని ప్రశ్నించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అసెంబ్లీ సెక్రెటరీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే నోటీసుల్లో ఎప్పట ఇవరకు వివరణ ఇవ్వాలో పేర్కొనలేదని సమాచారం. మరోవైపు నోటీసులు అందుకున్న పది మంది ఎమ్మెల్యేలు తమకు గడువు కావాలని కోరినట్లు సమాచారం.ఇదిలా ఉండగా సుప్రీ కోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 10వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులు జారీ అయిన వారిలో దానం నాగేందర్, తెల్లాం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, సంజయ్‌కుమార్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నారు. నియోజకవర్గాల డెవలప్మెంట్ కోసం అంటూ పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు ముఖ్యగా ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార పక్షంలోకి దూకడం సర్వసాధారణంగా జరిగే పరిణామే. ఈ కారణంగా ప్రభుత్వాలు పడిపోయి కొత్త ప్రభుత్వాలు వచ్చన సందర్భాలు కూడా ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే క్రిష్ణ మోహన్ రెడ్డి, రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరారు. వీరు కాకుండా శాసన మండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) భానుప్రసాద్, బస్వరాజు సారయ్య, దండె విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేషం, బొగ్గారపు దయానంద్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఏం చెబుతోంది?: ఒక రాజకీయ పార్టీ నుంచి ఎన్నికల్లో గెలిచాక, వివిధ కారణాలను సాకుగా చూపెట్టి మరో రాజకీయ పార్టీలో దూకడాన్ని అడ్డుకునేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకొచ్చారు. 1985లో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే 52వ రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూలును చేర్చారు. అందులో 101, 102, 190, 191 ఆర్టికల్స్ లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం గురించి వివరంగా పేర్కొన్నారు. ఒక రాజకీయ పార్టీ బి ఫారంపై (పార్టీ ఎన్నికల గుర్తు) గెలిచి, మరో పార్టీలో చేరి, విప్ ను ధిక్కరించిన సందర్భాల్లో స్పీకర్ అనర్హత వేటు వేయొచ్చు. అయితే, దీనిని నుంచి బయట పడేందుకు మెజారిటీ రాజకీయ పార్టీలు తమ పార్టీలో చేరిన వారిని తమ ఖాతాలో వేసుకోకుండా వారి మద్దతును మాత్రం కూడగడుతుంటాయి. అంతే కాకుండా ఒక పార్టీకి చెందిన మొత్తం సభ్యుల్లో 2/3 వంతు సభ్యులు పార్టీ మారితే, దానిని విలీనంగా పరిగణిస్తారు. ఇలాంటి సందర్భాల్లో ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తించదు.



నాటి టీఆర్ఎస్ చేసింది అదే: 2014 ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో అధికారంలోకి వచ్చిన అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం టీడీపీ శాసనసభా పక్షాన్ని తమ పార్టీలో విలీనం చేసుకోవడం ద్వారా ఆ పార్టీకి చెందిన పదకొండు మంది ఎమ్మెల్యేల సంఖ్యను తమ ఖాతాలో వేసుకుంది. శాసనమండలిలోనూ ఇదే జరిగింది. టీడీపీకి చెందిన ఎమ్మెల్సీలు అప్పటి టీఆర్ఎస్ లో విలీనం అయ్యారు. 2018 శాసన సభ ఎన్నికల్లో రెండో సారి అధికారం చేపట్టిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుంది. రెండింట మూడొంతుల మంది ఎమ్మెల్యేలు ఇలా పార్టీ మారడంతో కాంగ్రెస్ శాసన సభాపక్షం, బీఆర్ఎస్ శాసన సభాపక్షంలో వీలినం జరిగినట్లు ప్రకటించారు. దీంతో ఫిరాయింపుల చట్టం వర్తించలేదు.పదేళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ టీడీపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని బలం పెంచుకున్నట్టే.., కాంగ్రెస్ సైతం అదే బాటలో ఉంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకుంటోంది. కానీ, బీఆర్ఎస్ శాసన సభాపక్షాన్ని విలీనం చేసుకునేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు ఇంకా కాంగ్రెస్ లోకి రాలేదు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రధానంగా దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులను టార్గెట్ చేసి స్పీకర్ కు ఫిర్యాదు చేసింది. వాస్తవానికి తమ పార్టీ ఎన్నికల గుర్తుపై గెలిచిన సభ్యుడు ఇతర పార్టీలోకి వెళ్లడాన్ని నిరిస్తూ ఫిర్యాదు చేస్తే, సదరు సభ్యుడిపై అనర్హత వేటు వేసే నిర్ణయాధికారం సభాపతి (స్పీకర్)కి ఉంటుంది.ఇప్పటికే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ శాసన సభాపక్ష తరపున స్పీకర్ కు ఫిర్యాదు చేసినా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ హై కోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన సభ్యులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేసినా, చర్యలు తీసుకోవడంలో విఫలమైనా కోర్టుల్లో సవాల్ చేసే వెసులుబాటును పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కల్పించింది. దీని ఆధారంగానే బీఆర్ఎస్ హై కోర్టును ఆశ్రయించగా, నాలుగు వారాల్లోగా నిర్ణయాన్ని ప్రకటించాలని, ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ ముందు ఉంచాలని శాసన సభా కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

మొదటిపేజీ తరువాయి...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్‌స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మొయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్ల మంజూరీ రాష్ట్ర పరిధిలోనే ఉన్నందును ఆర్ / బీ డిపార్ట్ మెంట్ వేగంగా అనుమతులు మంజూరీ చేస్తుందని.. కాబట్టి వెంటనే సర్వే, టెండర్ పూర్వ పనులను ప్రారంభించాలని ఆదేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వపక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రూల్స్ పక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, సీఈ (అడ్మిన్) తిరుమల, సీఈ (స్టేట్ రోడ్స్) మోహన్ నాయక్, వివిధ జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లు ఇతర అధికారులు.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం



మొదటిపేజీ తరువాయి...

ప్రయాగ్‌రాజ్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# తప్పుల తడకగా బిసి కులగణన సర్వే

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనపై ప్రవేశపెట్టిన నివేదిక తప్పుల తడకగా ఉందని.. పూర్తిగా వాస్తవ విరుద్ధంగా ఉందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే బిల్లు తీసుకొని వచ్చేవారన్నారు. ఓబీసీలపై వలకబోస్తున్న ప్రేమ బయట పడిందని విమర్శించారు. బీసీల లెక్కలను తగ్గించి చూపించారని మండిపడ్డారు. బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు అని అప్పుడు కేసీఆర్ చెప్పారని.. ఇప్పుడు బీసీలను 42 శాతానికి తగ్గించారన్నారు. లేస్తే రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరుగుతారని.. కనీసం అవగాహన ఉండాలన్నారు. 10 శాతం ముస్లిం బీసీలు, 36 శాతం హిందూ బీసీలు అని పెట్టారని.. ఇది ఒక భారీ కుట్ర అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే అని.. ముస్లిం మన్నన పొందడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముస్లిం బీసీలు, హిందూ బీసీలు అంటూ రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని చేర్చారన్నారు. బీఆర్ఎస్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగడం కాదని..చదివితే రాజ్యాంగంలో ఏం ఉందో తెలుస్తుందని వ్యాఖ్యలు చేశారు.



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేసి ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. %ూా%. సేవలు, ఐపీ సేవలు, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ, రికార్డ్స్ కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు. సైకాలజీకి సంబంధించిన వార్డును, పిడియాట్రిక్ వార్డు, ఎమర్జెన్సీ వార్డు, గర్భిణీలకు సంబంధించి ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు, నార్మల్ డెలివరీకి సంబంధించి ట్రీట్ మెంట్ ఎలా ఇస్తున్నారని అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. అదే విధంగా పేషెంట్లకు సరఫరా చేసే ఆహారాన్ని నాణ్యమైనది అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. రోగులకు అన్ని రకాల చికిత్సలకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసీని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ ను పరిశీలించి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ ప్లాట్ఫామ్ నిర్మాణం మంజూరు చేసి పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్ డి ఓ మధుసుధన్, డా. ఏ. సుమన్ రావు, ఇన్-ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ యాకుబ్ పాషా, డిప్యూటీ రేసిడేంట్ మెడికల్ ఆఫీసర్, లు, వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ఈ నెల 8 నుండి 12 వ తేదీ వరకు వరకు నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున కోడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల(జాతర) జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి దేవాలయం తరపున చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. సుమారుగా 10 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. గుట్టపైన తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయించాలని, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం.పి.డి.ఓ. ను ఆదేశించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఆర్. టి. సి. బస్సులను కచ్చితంగా ట్రిప్స్ వేయాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల (జాతర) ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పార్కింగ్ స్థలంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కొండ చివరి ప్రాంతం అయినందున భక్తులు ప్రమాదకరమైన ప్రదేశాలలో ఫోటోలు తీసుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రమాద సూచికల బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు అర్చన చేసి కలెక్టర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, ఇంచార్జ్ డి.పి.ఓ. మదన్ మోహన్, నల్లగొండ గుట్ట ఆలయ ఈ.ఓ.వెంకన్న, ఎమ్మార్వో, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

విఐపి ల కోసం ప్రోటోకాల్ అధికారిని నియమించాలని, సూపర్ డెంటల్ ఆఫ్ పోలీస్ రవికుమార్ కు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని, దేవస్థానం చుట్టూ ఉన్న వ్యవసాయ భూములను స్వీకరించి పార్కింగ్ , తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాటుకు భూమి చదును చేయడం, యాదవ పెద్దలకు సాంప్రదాయ వస్తువులు, బట్టలు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్డీవో వేణుమాధవ్ కు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ శానిటేషన్, రోడ్లకు ఇరువైపున ఉన్న పొదలను తొలగింపు అలాగే తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, గుట్టపైన మహిళల కొరకు డ్రెస్సింగ్ రూమ్ లో ఏర్పాటు, అలాగే మూడు షిఫ్టులలో 24 గంటలు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చేయడం అన్ని పార్కింగ్ ప్లేస్ ల వద్ద టవర్ లైట్లు, గుడి చుట్టూ ఉన్న రోడ్లకు లైట్లు ఏర్పాటు, చేయాలని అలాగే స్టాల్స్ కొరకు ఆయా శాఖల వారికి టెంట్లు, బల్లలు, కుర్చీలు ఏర్పాటు 5 జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, అవసరమగు ప్రాంతాలలో టాయిలెట్స్ నిర్మాణం చేయాలని, గట్టుకు చుట్టుపక్కల ఏర్పాటును కమిషనర్ పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పరచాలని, పార్కింగ్ ప్లేస్ ల వద్ద భక్తులు ఎక్కువగా ఉండే ప్రాంతాల వద్ద త్రాగునీటి కొరకు పంపులు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది పారిశుధ్యం మరియు ఇతర పనులు పరిరక్షించడానికి పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నిచోట్ల లైట్ల ఏర్పాట్లు ఉండాలని అలాగే జాతరకోవచ్చు భక్తుల అహ్లాదం కోరకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసిన పిదప అన్ని వినోద వస్తువులతో ట్రైలర్ రన్ నిర్వహించాలని, అనుమతులు నిబంధనలకు కచ్చితంగా పాటించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు, అలాగే వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా విధులు ఏర్పాటు చేయాలని దగ్గరలో ఉన్న పీహెచ్సీ లలో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం కు ఆదేశించారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు ఆలయం చుట్టూ కలర్ లైటింగ్ ఏర్పాట్లు, అవసరమైన చోట ప్రసాద్ కౌంటర్లు అమర్చటం అలాగే ఆలయం పైన ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని జాతర జరుగుటైంలో కామన్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, దీనికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈసారి జాతరకు 16వ తేదీన సాయంత్రం నుండి 18వ తేదీ వరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని ఈవో కుశలయ్య తెలిపారు. గుట్ట పైన స్నానాలు చేసిన పిమట దుస్తులు మార్చుకొనుటకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని ,కళ్యాణ కట్ట వద్ద తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాలయంలోకి దర్శనానికి వచ్చే వీఐపీలకు రెవెన్యూ మరియు ఎండోమెంట్ సిబ్బంది సమన్వయంతో దర్శనాలు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ



అధికారులు భక్తులకు తాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాత్కాలిక మరుగుదొడ్లు బాత్ షవర్లు తగినంత నీటి సరఫరా జరిగె విధంగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు లింగమంతుల స్వామి జాతరకు వచ్చే అన్ని రోడ్లను పరిశీలించి, బషెస్ ను తొలగించి రోడ్లను భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు దేవస్థానం వద్ద క్యూలైన్, మెట్లు ,చెరువు చుట్టూ బార్కెట్లు, చెరువుచుట్టూత బార్కెట్స్ తో పాటు ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది కంట్రోల్ రూమ్ వద్ద ఒక పెద్ద అగ్నిమాపాక యంత్రం, పార్కింగ్ ప్లేస్ వద్ద అగ్ని మాపక యంత్రం ,రెండు మొబైల్ వెహికల్స్ కూడా సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ జిల్లా అభిమాపక అధికారికి ఆదేశించారు. ఆర్టీసీ సిబ్బంది తాత్కాలిక బస్టాండ్ ల ఏర్పాటు, అలాగే బస్సులు సులువుగా వెళ్లడానికి రావడానికి రోడ్డు మార్గాలు, రాష్ట్రంలోని అన్ని ప్రముఖ ప్రదేశాల నుండి వచ్చే బస్సులకు ఏర్పాట్లు చేయాలని, అలాగే బస్సుల ద్వారా ప్రముఖ ప్రదేశాలకు జాతర గురించి తెలిసే విధంగా గోడ పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ వారు ముఖ్యమైన కూడళ్ల వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేసి పరిశీలించాలన్నారు. జాతర జరిగే సమయంలో ఆహార కమిటీలు ఆహార పదార్థాలు విక్రయించే వద్ద పరిశీలించాలని భక్తులకు పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు సమయంలో మీడియా మిత్రులకు అన్ని ఏర్పాట్లు చూడాలని అలాగే సంస్కృతిక కార్యక్రమాలు ,అన్ని కార్యక్రమాలను విడియో కవరేజీ, పోస్టర్ల ముద్రణ, అన్ని ప్రాంతాలకు గోడపత్రికలు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు తమ సేవలు అందించాలని ,జాతర విజయవంతానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, లింగమంతుల స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, ఆర్డిఓ వేణుమాధవ రావు, సిపిఓ ఎల్ కిషన్, డి.ఎస్.పి రవికుమార్, డి యం హెచ్ ఓ కోటాచలం, డిపిఓ నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎండోమెంట్ ఈవో కుశలయ్య, కలెక్టరేటే ఎవో సుదర్శన్ రెడ్డి , సూపర్నెంట్ పద్మారావు, తాసిల్దారులు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, పంచాయతీరాజ్ ఈఈ మాధవి, ఏ ఈ రాహూల్, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ వైస్ శ్రీనివాసరావు , గ్రిడ్ అరుణాకర్ రెడ్డి, డి టి ఓ సురేష్ రెడ్డి , ఫైర్ ఆఫీసర్ నారాయణ, డి ఎం ఆర్ టీసీ డి సుందర్. ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**-రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్ కుటుంబాలు**

**-కుల గణన పేరుతో బీసీలకు అన్యాయం**

**-మాజీ ఎమ్మెల్యే వడితల సతీష్ కుమార్**



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: కులగణన పేరుతో బీసీలకు అన్యాయం చేశారని సగం ఇళ్లకు కుల గణన సర్వే జరగనేలేదని సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసే కుట్ర చేస్తోందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని సింగరాయ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఏర్పాటుచేసిన ఎన్నికల సమీక్ష సమావేశానికి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైనారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు ,రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బి ఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ కార్యకర్తలకు భరోసానిచ్చారు రేవంత్ రెడ్డి కులగణన చేయమని మమ్మల్ని అడుగుతారా అనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి తప్పులు తడక రిపోర్టు తయారు చేసి బీసీలకు అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని ఇపుడు ఇలాంటి తప్పుడు సర్వేతో బీసీల తో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కూడా మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే బలహీన వర్గాల వ్యతిరేక సిద్ధాంతమన్నారు. సగం ఇండ్లకు సర్వే చేసేవారు వెళ్లనే లేదని, అవసరమైతే ఇంకో నెల రోజులు సమయం తీసుకోండి, మళ్ళీ సర్వే చేసి బీసీల సంఖ్యను సరిగ్గా చెప్పాలని డిమాండ్ చేశారు. 2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు బీసీల సంఖ్య 51% ఉండగా ఇప్పుడు కాంగ్రెస్ చేసిన కులగణన సర్వేలో 46శాతం వరకు ఎట్లా తగ్గిందని ప్రశ్నించారు మీ సర్వే వలన బీసీలు ఎవరూ సంబరాలు చేసుకోలేదని, కేవలం గాంధీ భవన్ లోనే పార్టీ సంబరాలు చేసుకున్నారని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక ఎనిమిది లక్షల ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మళ్లీ కేసీఆర్ కచ్చితంగా రావాలని ఆటో డ్రైవర్లు కోరుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ఈ ప్రత్యేక శాసనసభ సమావేశాల్లో బీసీలకు ఏమైనా బిల్లు తెస్తున్నారేమో అని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులకు అడియాసనే మిగిలింది బీసీలకు మొండి చేయి చూపించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలకు నమ్మకం తగ్గిపోయిందన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుంటే యాభై ఏడు రకాల వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం?" అంటూ మాట్లాడారనీ,ఇదే రేవంత్ రెడ్డి ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ప్రజలను గారడి మాటలతో పక్కదోవ పట్టిస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ మోసాలను ఇప్పటికైనా గ్రహించాలని అన్నారు.ఆనాటి సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 1కోటి 85 లక్షల 61 వేల 856 %-% అంటే 51శాతం కాగా, ముస్లిం బీసీల 10శాతం కూడా కలిపితే, మొత్తం బీసీల సంఖ్య 61శాతం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ సర్వే రిపోర్ట్ను తగలబెట్టండి అని చెప్పడం చూస్తుంటే కాంగ్రెస్ చేసిన సర్వే తప్పుల తడకగా చెప్పకనే చెప్పారని అభివర్ణించారు. రేవంత్ సర్కార్ కి కమీషన్లతో తమ జేబులు నింపుకోవడంలో ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో లేదని దుయ్యబట్టారు. గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం భారీగా పడిపోయిందని, రేవంత్ పాలన తుగ్లక్ పాలన గా గోచరిస్తుందని తెలంగాణ ఆగమాగం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ అమలు కానీ హామీలను కూడా వారికి వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై కృషి చేయాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ దురాగతాలపై సోషల్ మీడియా వేదికగా ప్రజలను చైతన్య పరుస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వింజపల్లి గ్రామానికి చెందిన గర్రెపల్లి వీరయ్య తో పాటు పలువురు ఇతర పార్టీల నుండి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి ,ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్రావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి ,మాజీ,తాజా మాజీ ప్రతినిధులు,కార్యకర్తలు, మండల కార్యవర్గం, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఫిబ్రవరి 10 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఫిబ్రవరి 10 రోజున ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒక వేళ ఈ రోజున మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 17 నాడు మాప్ ఆప్ డే నాడు తప్పక అందించాలని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫెక్టులు ఏమి ఉండవువని ప్రజల్లో,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితి లోకి వెళ్లిపోయారు. ఆ ఫ్రస్ట్రేషన్ గత కొన్ని నెలలుగా సామాన్యులపై తీర్చుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతున్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుడ్గి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మడ్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మడ్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి ...

హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 2రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వనికి పోతున్నాయి. వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుంటున్నారు

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేక%శీ% కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యమని అన్నారు. 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త అని తెలిపారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులనుప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ జిల్లా కోశాధికారి వైద రామాంజం మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగానిధులుకేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగు పరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని,బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు ,కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు కోల అశోక్,సదాల భాస్కర్, బొమ్మ కంటి రాజిరెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్,సుద్దాల రవీందర్ రెడ్డి,సర్వ శీను,తాళ్ల రాజశేఖర్ రాజేంద్రప్రసాద్,హర్ష రాజు,వొడ్నాల రాజు,ప్రణయ్, ప్రభాకర్ రెడ్డి,మహేష్ భార్గవ్,కట్ల వెంకటేష్,కుమార్ కొమురయ్య, అనిల్ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ ప్రాంగణం విద్యార్థినులకు

# ప్రత్యేక అభినందనలు

**- జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్హౌముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలోహౌరాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌హౌను కలిసారు.రాష్ట్ర స్థాయిలో జరిగినహౌఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాం గణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యే కంగా అభినందనలు తెలిపారు.హౌహౌ విద్యార్థినులుహౌజీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చుహౌ విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలోహౌమహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి పాటించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించే అంశంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాటారం, భూపాలపల్లి సబ్ డివిజన్లు పరిధిలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసన మండలి సభ్యుల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికకు 215 మంది పురుషులు, 114 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. వీరి కోసం భూపాలపల్లి, మొగుల్లపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, టేకుమట్ల, కొత్తపల్లి గోరిలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కాటారం డివిజన్ పరిధిలోకి వచ్చే ఉపాధ్యాయ శాసనమండలిలో 64 మంది పురుషులు, 19 మంది మహిళలు ఓటు హక్కు వినియోగానికి మహదేవ పూర్, మహా ముత్తారం, మల్హార్ రావు, కాటారం, పలిమెలలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్ట భద్రుల శాసన మండలి ఎన్నికల్లో 1734 మంది. పురుషులు, 749 మంది మహిళలు ఓటు హక్కు వినియోగానికి మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హార్ రావు, కాటారం, పలిమేలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీ అయిందని ఫిబ్రవరి 10వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామి నేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13 వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయడానికి టీములు ఏర్పాటు చేశామని, ప్రచారానికి సంబంధించి అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమల్లో జిల్లా యంత్రాంగపు ఆదేశాలు పాటించాలని సూచించారు. ఈనెల 10వ తేదీన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా అందజేస్తామని ఆయన తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ఆర్డిఓ, మంథని నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాలకు కాటారం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎంసీఎంసీ నోడల్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ బాబా ,నవీన్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, మంద కృష్ణ చిత్ర పటాలకు పాలాభిషేకం



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: మంథని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నాయకులు ఎస్సీ వర్గీకరణను ఆమోదించి మాదిగ మాదిగ ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్ కేటాయించినందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంథని రాకేష్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ గత 30 సంవత్సరాల పాటుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలు మాదిగ ఉపకులాలు విద్య రంగం ఉద్యోగం ఉపాధి రంగాలలో తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రకటన ఇచ్చిందన్నారు. మంగళవారం జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఏక సభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా వర్గీకరణను ఆమోదింపజేసుకొని శాసనమండలి ద్వారా ఆమోదించి 3 దశాబ్దాల ఉద్యమానికి న్యాయం జరిగిందని అన్నారు. అంతిమంగా మాదిగల ధర్మ బద్ధమైన కోరికకు ఆమోదముద్ర వేయడం యావత్ మాదిగ మరియు ఉపకులాలు ఈ నిర్ణయాన్ని హర్షిస్తున్నాయని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ ద్వారానే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధ్యమైందని, వర్గీకరణకు కృషిచేసిన శ్రీధర్ బాబు కు మంథని నియోజకవర్గ మాదిగ మాదిగ ఉపకులాల తరఫున మంథని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక శంకర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాదిగ నాయకులు బూడిద తిరుపతి, తోకల మల్లేష్, వేల్పుల రాజు, మంథని కరుణకృష్ణ, బూడిద రమేష్, మంథని సమ్మయ్య, కొయ్యల మొండి, అక్కపాక సది, కాశిపేట బాపు, రోడ్డ రాజేశ్వరరావు, కన్నూరి ఓదెలు, బూడిద రంజిత్, మంథని శ్రీనివాస్, కన్నూరి రవి, కలువల రాజేశం, మాదిగ నాయకులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే-ఐజెయు

## కరీంనగర్ జిల్లా శాఖ 2025 డైరీ

# ఆవిష్కరణ..



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియు డబ్ల్యూజె ఐజేయు కరీంనగర్ జిల్లా శాఖ ముద్రించిన 2025 డైరీని స్థానిక యూనియన్ కార్యాలయం ప్రెస్ భవన్ లో ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కరీంనగర్ జిల్లా శాఖ డైరీ ని ముద్రిస్తుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా 2025 డైరీని ముద్రించామని... జర్నలిస్టుల దినచర్యలో భాగంగా ఉపయోగపడే విధంగా సమగ్ర సమాచారంతో అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని ప్రపంచంలో జరిగే ప్రతి విషయాన్ని అందులో పొందుపరచుకునే విధంగా ఉంటుందని ఈరోజు డైరీ ని ఆవిష్కరించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, కోశాధికారి గాజుల వెంకటేష్ రాష్ట్రహెల్త్ కమిటీ సభ్యులు విజయసింహారావు, నర్సింగోజు మహేందర్, రాష్ట్ర సోషల్ అండ్ డిజిటల్ మీడియా క్యాంపెనింగ్ కమిటీ సభ్యులు ఒంటెల కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు సయ్యద్ ఇమాముద్దీన్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఊరడి రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఏ శైలేందర్, ఎండి సుకూర్, సంయుక్త కార్యదర్శులు దాడి సంపత్, పోలు సంపత్, నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ ఎంఏ అసాద్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ తోడేటి తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, కె గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, సిరిసిల్ల అనిల్, ఏండి రఫీ, ఆర్ నర్సింగం, బుర్ర పరశురామ్ గౌడ్, కె రఘు, కె చేతన్ క్రాంతి, బి సదానందం, జి కేశవరెడ్డి, ఎండి అఫ్జల్ పాషా, రామడుగు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి రామస్వామి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: తెలంగాణకే తలమానికంగా నిలవనున్న రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్రాల మధ్య దోబూచులాట కొనసాగుతోంది. ఉత్తరభాగం పనులకు సై అన్న కేంద్రం.... దక్షిణభాగంపై నోరుమెదపడం లేదు. రెండు వైపులు ఒకేసారి చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విజ్ఞప్తి చేసినా.... కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. దాంతో తెలంగాణ ప్రభుత్వం సొంతంగా నిర్మించనుందా అనే చర్చ మొదలైంది. నిధుల సేకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది ప్రాంతీయ వలయరహదారి దక్షిణభాగం నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. మొదటిసారి ఒక్క బిడ్ కూడా దాఖలు కాకపోవడంతో రెండోసారి మళ్లీ టెండర్లు పిలవగా...మార్చి 9 వరకు గడవు ఉంది. దక్షిణభాగం పనులకు సుమారు రూ.14 వేల కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. నిధులు సేకరణ, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు సైతం పిలిచింది. అలాగే వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌కు సలహాలు, సూచనలు ఇవ్వడానికి సైతం టెండర్లు ఆహ్వానించింది. ప్రాంతీయ వలయ రహదారి ఉత్తరభాగం నిర్మాణంపై ఆసక్తి చూపుతున్న కేంద్రం దక్షిణభాగంపై మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో కేంద్రం చేతులెత్తేస్తే...రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను సైతం రేవంత్‌రెడ్డి సర్కార్ ఆలోచిస్తోంది. నిధులు సమీకరణం ఎలా చేయాలన్నదానిపై దృష్టిసారించింది. ఇప్పిటికే పలుమార్లు దక్షిణభాగం పనులు తామే చేపడతామని సైతం ప్రకటించింది. నిధుల సమీకరణ కోసం ప్రపంచ బ్యాంకు, జైకా, ఏడీబీ సాయం తీసుకోవాలని యోచిస్తుంది. దక్షిణభాగం పనులు చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూనే... ప్రత్యామ్నాయంగా రాష్ట్రప్రభుత్వం సైతం తన పని తాను చేసుకుంటూపోతోంది. డీపీఆర్, పీఎంయూ, నిధుల సేకరణ వంటి వాటికి టెండర్లు పిలిచి...బిడ్ దక్కించుకునే కన్సల్టెన్సీ సంస్థ ఇచ్చే నివేదికనే కేంద్రానికి ఇచ్చి దాని ఆధారంగా ఈ పనులు కొనసాగించే సాగనున్నాయి. ఉత్తర భాగం పనులకే రూ.7,104.06 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. టెండర్లు దక్కించుకున్న సంస్థ రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలి. అయితే ఉత్తరభాగం పనులతోపాటు దక్షిణభాగం పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దాదాపు 189.20 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ పనులకు రూ.14వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది.ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలే పూర్తిగా మారిపోనున్నాయి. భూముల ధరలు పెరగడంతోపాటు స్థిరాస్థి వ్యాపారం వృద్ధి చెందనుంది. అలాగే తెలంగాణలోని ప్రతి నగరం, పట్టణానికి జాతీయ రహదారితో అనుసంధానం ఏర్పడనుంది. ముఖ్యంగా కేపిటెల్ సిటీ హైదరాబాద్‌కు వచ్చే మార్గం సుగమం కానుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఓఆర్ఆర్...హైదరాబాద్‌కు మణిహారంగా మారింది. దేశంలోని ఏ రాజధానికి లేని విధంగా...రాజధాని చుట్టూ 150 కిలోమీటర్లకు పైగా నిర్మించిన ఈ ఎక్స్‌ప్రెస్ వేతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతోపాటు... సమీపప్రాంతాలన్నీ అభివృద్ధి చెందాయి. ఇప్పుడు కొత్తగా నిర్మించనున్న ఆర్ఆర్ఆర్‌తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈరెండు వలయ రహదారుల మధ్య ప్రాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక అభివృద్ధి ప్రాంతంగా భావిస్తోంది.

బీరు సీసా ఓ పని చేశాడు. ఇంకముంది అతని నాలుక ... ఒక చుక్క గొంతులో వేసుకున్నాడు. ఏదో టేస్ట్ తేడాగా ఉండడంతో, మళ్లీ సీసాలో చూశాడు, ఇంకేముంది పరుగుపరుగున వైన్స్ షాప్ వద్దకు చేరుకున్నాడు. పాపం అంతలోనే ఏం జరిగిందని అనుకుంటున్నారా.. అయితే ఈ కథనం చదవాల్సిందే.ఓ యువకుడు ఆశగా బీరు సీసా కొనుగోలు చేసి చివరకు ఖంగుతిని, ఏకంగా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసేవరకు వెళ్లాడు. అంతలా ఆ బీరు ప్రియుడికి కోపం రావడానికి పెద్ద కారణమే ఉంది. అయితే సదరు వైన్స్ షాపు యజమాని ఇచ్చిన సమాధానంతో ఆగ్రహం వ్యక్తం చేసిన యువకుడు ఫిర్యాదు వరకు వెళ్లాడు. ఎట్టకేలకు అధికారులు కూడ ఆ బీరులోని కాస్త సేకరించి శాంపిల్స్ కు పంపించేందుకు సిద్దమవుతున్నారుపెద్దపల్లి జిల్లా రంగం పల్లి లోని శ్రీ వెంకటేశ్వర వైన్స్ లో శ్రీనివాస్ అనే యువకుడు బీరు కొనుగోలు చేశాడు. స్నేహితులతో కలిసి తాగేందుకు సిద్దమయ్యాడు. అంతలోనే బీరు లో ఉన్న చెత్తను గమనించి షాక్ కు గురయ్యాడు. అప్పటికే కొంత బీరు తాగిన యువకుడు స్థానిక వైన్స్ షాపు నిర్వాహకులను నిలదీశాడు.తమకు సంబంధం లేదని యాజమాని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారట. దీంతో శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. శాంపిల్ సేకరించి ల్యాబ్ పంపుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపినట్లు సమాచారం. జిల్లాలో తరుచూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటుండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.ఒకటి కాదు రెండు కాదు ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు కోకొల్లలు వస్తున్నాయని బీరు ప్రియులు ఆరోపిస్తున్నారు. మరి తయారీలో తేడా జరుగుతోందా? లేక మరెక్కడైనా తప్పు జరుగుతుందా అన్నది ఎక్సైజ్ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. రానున్నది ఎండాకాలం. బీర్లకు గిరాకీ ఎక్కువ. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కూడ, నాణ్యతా ప్రమాణాలు పాటించని బీర్ల యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికైనా బీరు త్రాగే వారు తస్మాత్ జాగ్రత్త.. ఒకసారి చెక్ చేయండి.. లేకుంటే ప్రాణాలు పోతాయని హెచ్చరిస్తున్నాడు శ్రీనివాస్.

# తగ్గుతున్న అగ్రవర్ణాల జనాభా

## గిరిజనుల కంటే ముస్లింలు ఎక్కువ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: అగ్రవర్ణాలు అంటే.. తెలంగాణలో వెలమ, రెడ్లు, బ్రాహ్మణులు, క్షత్రియులు, తదితర కులాలను భావిస్తారు. తెలంగాణలో వెలమ, రెడ్డి, బ్రాహ్మణ సామాజికవర్గం వారే అగ్రవర్ణాలుగా పనిగణింపబడుతున్నారు. ఒకప్పుడు తెలంగాణలో వీరిదే పెత్తనం. దొర, పటేల్ పేర్లతో బీసీలు, దళితులతో పిలిపించుకున్నారు. భూములు వారి చేతుల్లోనే ఉండేవి. అయితే తర్వాత జరిగిన పరిణామాలు, భూపరిధి చట్టం, చదువు అందరికీ అందుబాటులోకి రావడంతో మిగతా సామాజికవర్గాలు కూడా ఎదుగుతున్నాయి. రిజర్వేషన్ల ఫలితంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అయితే దశాబ్దాలుగా కుల గణన చేపట్టకపోవడంతో రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి ఉన్న రిజర్వేషన్లే 75 ఏళ్లుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ కుల గణన చేసి వాటి ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ క్రమంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే తాము అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు 2024లో కుల గణన చేపట్టింది. దానికి సబంధించిన నివేదికను ప్రభుత్వం ఆదివారం(ఫిబ్రవరి 2న) విడుదల చేసింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి.కుల గణన నివేదిక ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీలు 46.25 శాతం ఉన్నారు. అంటే 1.24 కోట్ల మంది బీసీలు ఉన్నారు. ఆ తర్వాత అగ్రవర్ణాలు అంటే ఓసీలు 18 శాతం ఉన్నారు. అయితే వీరిలో ఓసీ ముస్లింలు 2.5 శాతం ఉన్నారు. వీరిని తీసేస్తే హిందూ అగ్రవర్ణాలు 15.79 శాతం మాత్రమే. ఇదే సమయంలో ఎస్సీలు 17.43 శాతం ఉన్నారు. అంటే 61,84,319 మంది ఉన్నారు. ఎస్టీలు 37,05,929 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో ఎస్టీ జనాభా శాతం 10.45 గా ఉంది.ఇక తెలంగాణలో ముస్లిం జనాభా భారీగా ఉంది. 44,57,012 మంది ఓసీలు ఉన్నారు. మొత్తం జనాభాలో 12.56 శాతంగా ఉంది. అంటే గిరిజన జనాభాకన్నా ముస్లిం జనాభా పెరిగింది. ఇక బీసీ ముస్లింలను విడిగా లెక్కించారు. వారి సంఖ్య 35,76,588 గా తేలింది. మొత్త జనాభాలో 10.08 శాతంగా ఉన్నారు. మొత్తంగా 96,9 శాతం జనాభాను సర్వే చేశామని, 3,54,77,554 మంది వ్యక్తుల వివరాలు తీసుకున్నామని ప్రభుత్వం ప్రకటించింది. లక్ష ఇళ్లకు తాళాలు వేసి ఉన్నాయని తెలిపారు. మరో 1.68 లక్షల మంది తమ వివరాలు ఇవ్వడానికి నిరాకరించారని తెలిపింది. రాష్ట్రంలో ప్రజలకు సామాజిక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలు అందించడం వలన, బడుగు బలహీన వర్గాల జనాభా పెరిగిం ది. అగ్రవర్ణ కుటుంబాలు పెద్దగా పట్టు కట్టిన ప్రాంతాల కంటే, వార్షిక ఆదాయం ఎక్కువగా ఉండే, పట్టణాల వైపు వెళ్లడం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వారి జనాభా తగ్గింది. ఈ విధంగా, అగ్రవర్ణ జనాభా తగ్గడంవారి సంఖ్యలోతగ్గుదల మాత్రమే కాకుండా, సమాజం లో సామాజిక, ఆర్థిక మార్పుల సంకేతాలుగా భావించవచ్చు. 52 నుంచి 46 శాతానికి తగ్గారా..: తెలంగాణలో ఏ లెక్కన చూసినా 50-52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తోందని... కానీ ప్రభుత్వం 46.25 శాతంగా ఉన్నట్లు తేల్చడం బాధాకరమన్నారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తోందన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి ఃఅ, ాఅ, ాా జనాభా తగ్గుతుందా? అని ప్రశ్నించారు.కులగణన సర్వేలో బీసీల జనాభా తగ్గడంపై బీసీ మేధావుల ఫోరం సైతం పలు ప్రశ్నలు లేవనెత్తింది. 2014 సమగ్ర సర్వేలో బీసీల జనాభా 1.85 కోట్లు అంటే 51 శాతం ఉంటే.. ఇప్పుడు 1.64 కోట్లు అంటే 46.25 శాతం మాత్రమే ఉందని ఫోరం నేతలు అన్నారు. ఃఅ, ాఅ, ాా, ముస్లింల జనాభా 25.98 లక్షలు తగ్గిందని అదే సమయంలో ఓసీల జనాభా 15.89 లక్షలు పెరిగిందన్నారు. ఇది ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచిూ ప్రయోజనాలను కాపాడేందుకు ఇలా చేశారని ఆరోపిస్తున్నారు.సర్కార్ ప్రకటించిన కులగణన లెక్కలు తప్పుల తడక అని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. గత ప్రభుత్వ హయంలో చేసిన సర్వేలో 52 శాతం బీసులు ఉంటే.. ఇప్పుడు 46 శాతానికి ఎలా తగ్గారని ప్రశ్నించారు. బీసీ జనాభా తగ్గి ఓసీల జనాభా ఎలా పెరిగిం దో చెప్పాలన్నారు. బీసీ సామాజిక వర్గ ప్రజల పొట్ట కొట్టడానికే తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇచిూ రిజర్వేషన్లు కాపాడేందుకు బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. ఈ లెక్కలను మళ్లీ రివ్యూ చేయాలని ఆయన ప్రభుత్వా?న్ని డిమాండ్ చేశారు.

# మణుగూరు మున్సిపాలిటీ అన్నారం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల లేక అల్లాడుతున్న ప్రజలు..

**- ఓట్ల కోసమే నాయకులు వస్తున్నారు తప్ప, మా నీళ్ల గోస తీర్చట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.**

**- ఈసారి మున్సిపాలిటీ ఓట్లకు పార్టీల నాయకులు మా ఊరు వస్తే తగిన బుద్ధి చెబుతామని అంటున్న గ్రామ ప్రజలు..**

భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: గతంలో పనిచేసిన ప్రభుత్వాలు ప్రస్తుతం పనిచేస్తున్న ప్రభుత్వాలు ప్రజలకు అద్భుతంగా మంచినీళ్లు ఇస్తున్నాయని ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నా అందుకు విరుద్ధంగా మణుగూరు మండలంలోని అన్నారం గ్రామంలో చుక్కనీరు లేక గ్రామ ప్రజలు అల్లాడుతున్నారు. పక్కా మంచినీటి కనెక్షన్స్ ఇండ్లలోకి ఇవ్వకపోవడంతో నీళ్ల కోసం ఆందోళన చేస్తున్నారు.బుక్కెడు నీళ్ల కోసం అల్లాడుతున్నామని మిషన్ భగీరథ పైప్ లైన్ ఇండ్లలోకి ఇవ్వలేదని డ్రైనేజీ లోనే మంచినీళ్ల పైపును వదిలేశారని డ్రైనేజీ నీళ్లు మంచినీళ్లు కలిసి ఆ నీళ్లు తాగడం వల్ల విష జ్వరాల బారిన పడుతున్నామని ఈ మధ్యనే విష జ్వరాలతో మంచం పట్టి మరణించిన దాఖలాలు ఉన్నప్పటికీ స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ గాని పార్టీ నాయకులు గానీ ఇటువైపు అన్నారం గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనునిత్యం నీళ్ల కోసం ఒక యుద్ధం చేయాల్సి వస్తుందని డ్రైనేజీలోకి దిగి చుక్క చుక్క నీరు మగ్గుల్లో పట్టుకుని సేకరించుకోవాల్సి వస్తుందని ఉన్న సమయం అంతా నీళ్లు సేకరించడానికి సరిపోతుందని, పురుగు బూసి రాత్రి వేళలో కరిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము అన్నారం గ్రామ ప్రజలం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలం వాసులం కాదా మమ్మల్ని ఎందుకు ఇలా వదిలేసారని మున్సిపాలిటీ కమిషనర్ను నిలదీస్తున్నారు. వచ్చేది



ఎండాకాలం కావడంతో నీళ్లతో అల్లాడుతున్నామని పిల్లాపాపలతో బుక్కెడు నీళ్ల కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని రోదిస్తున్నారు. ఈ సారి స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో మా అన్నారం గ్రామానికి ఓట్లు అడగడానికి వచ్చిన పార్టీ నాయకులను నిలదీస్తామని ఎవరైతే మా గ్రామానికి ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి మంచినీళ్లు అందిస్తారు, ఆ పార్టీకి ఓట్లు వేస్తామని తెగేసి చెప్తున్నారు. ఈసారి మా గ్రామానికి వచ్చిన పార్టీలకు స్పష్టమైన హామీ మంచినీళు ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇస్తామన్న పార్టీకే ఓట్లు వేస్తామని అలా కాని పక్షంలో రాజకీయ పార్టీలను మా అన్నారం గ్రామంలో బహిష్కరిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్ల ద్వారా ఇంటింటికి మంచి నీళ్ల కనెక్షన్ ఇచ్చి ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తున్నప్పటికీ మా అన్నారం గ్రామాన్ని వెలివేశారని ఒక్క చిక్కనీరు రాక అల్లాడుతున్నామని పార్టీ నాయకులు గానీ అధికారులు గానీ మా గ్రామవైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మా గ్రామంలో ఎన్నికలను బాయ్ కట్ చేస్తామని ఎవరైనా నాయకుడు మా ఊర్లో ఓట్లు అడగాలంటే ముందు ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ పక్కాగా మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇచ్చిన తర్వాతే ఓట్లు అడగాలని స్పష్టం చేశారు.. అలా ఇంటింటికి పక్కా మంచినీళ్ల కనెక్షన్ ఇస్తామని హామీ పత్రం రాసి ఇవ్వాలని ఆయా పార్టీలను హెచ్చరించారు. ఎన్నోసార్లు స్థానిక మున్సిపల్ మణుగూరు కమిషనర్ కి దరఖాస్తులు ఇచ్చిన పట్టించుకున్న దాఖలా లేవని బుక్కెడ నీళ్ల కోసం పిల్లాపాపలతో అల్లాడుతున్నామని రానున్న ఎండాకాలంలో మరింత నీళ్ల సమస్య ఎక్కువ కానుందని ఇకనైనా స్థానిక మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే స్థానిక నాయకులు పట్టించుకుని మా ఊరికి ఇంటింటికి నల్ల కనెక్షన్ ద్వారా మిషన్ భగీరథ నీళ్లు ఇస్తేనే మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేస్తామని స్పష్టం చేస్తున్నారు. ఓట్లు ఉన్నప్పుడే అన్నారం గ్రామ ప్రజలు నాయకులకు గుర్తు వస్తారని ఓట్లు అయిపోయిన తర్వాత మా వైపు తిరిగి చూసే నాథుడు లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా అన్నారం గ్రామంలో నీళ్లగోస తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. ఇకనైనా స్థానిక మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ చర్యలు తీసుకొని మా అన్నారం గ్రామ ప్రజలకు ఇంటింటికి పక్క నల్ల కనెక్షన్ ద్వారా మంచినీళ్లు అందించాలని లేనిపక్షంలో స్థానిక ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్ మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ పై మూకుమ్మడిగా అన్నారం గ్రామ ప్రజలం ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు..

# బి సి ల ను మోసం చేయడానికే రేవంత్ రెడ్డి కుట్ర



నర్సంపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: బి సి ల రిజర్వేషన్ అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు. బుధవారం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశాడు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ధికారంలోకి రాగానే బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పిస్తానని, కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ సభ పెట్టి బీసీల ఓట్లు దండుకున్న ముఖ్యమంత్రి నయావోసానికి తెరలేపుతున్నాడని విమర్శించాడు.అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధం చేయలేమని చేతులెత్తేసి ముఖ్యమంత్రి బీసీలకు 42 శాతం ఇస్తామని,ఇతర పార్టీలు కూడా ఇవ్వాలని మరో మోసానికి కాంగ్రెస్ పార్టీ పూనుకుంటున్నదని అన్నాడు.100 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం ప్రజలకు అవకాశం ఇవ్వలేదని తెలిపాడు. ఎన్నికల్లో సీట్ల కోసమే బిసి రిజర్వేషన్ కాకుండా రిజర్వేషన్ చట్టబద్దత కలిపిస్తే అన్ని విధాలా బాగుంటుందన్నాడు.ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, అమలు చేయకుండా, ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో బిసి రిజర్వేషన్ కూడా మోసంగా మిగిలిపోతుందన్నాడు. అసెంబ్లీ వేదికగానే కాంగ్రెస్ పార్టీ తప్పుడు లెక్కలతో వాళ్ల బండారం బహిర్గతమైందని అన్నాడు.కెసిఆర్ సారథ్యంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న నిబద్ధత కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణ సర్వేలో లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నాడు.ఇది స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న విషయమని తెలిపాడు.అందరికీ రేషన్ కార్డులని.జాబితా అంతా తప్పులతడుకలతో కూడుకున్నాదని అన్నాడు.నా ప్రమేయం లేకుండా నా పేరు కూడా అందులో ఎక్కించి నీచ రాజకీయాలకు పాల్పడ్డ దౌర్భాగ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నాడు.కుల గణన సర్వేలో 55వ నెంబర్ కాలంలో మీకు రేషన్ కార్డు ఉందా లేదా అని ప్రశ్న ఉంటే దానికి నేను లేదని టిక్ చేస్తే జాబితాలో నా పేరు వచ్చిందన్నాడు.దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ సర్వే ఎంత తప్పులతడుకాగా, లోప భూయిష్టంగా జరిగిందనన్న విషయం ప్రజలకు అర్థం అయిందాన్నాడు.రేషన్ కార్డుల పంపకం అనేది అబద్ధం, బూటకమని ప్రజలను మోసం చేసే ప్రక్రియ అన్నాడు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక

గురువారం 06-02- 2025




# స్పెషల్ సాంగ్ చేయబోతున్న శ్రియ



టాలీవుడ్‌లో శ్రియ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు ఈ బ్యూటీ యంగ్ హీరోల నుంచి సీనియర్ హీరోల వరకూ తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తెలుగు తమిళ్ భాషల్లో అనేక హిట్లు ఇచ్చిన శ్రియఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించింది. ఆమెసరసన నటించడానికి స్టార్‌హీరోలు కూడా ఎదురు చూసేవారు ఇప్పుడు నాలుగు దశాబ్దాల వయస్సులో కూడా శ్రియ తన అందంతో కుర్రాళ్లను ఆకట్టుకుంటుంది. హిట్లు ఫ్యాన్ ఫాలో యింగ్ ఇప్పటికీ ఆమెకు ఉంది కానీ ఇప్పుడు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. ఇటీవల "ఆర్ ఆర్ ఆర్" సినిమాలో చిన్న రోల్‌లో కనిపించి సినిమాల్లో క్రమంగా తగ్గింది.ప్రస్తుతం శ్రియ ఎక్కువగా తన కుటుంబంతో సమయాన్ని గడుపుతోంది భర్త, కూతురు తో కలిసి శ్రియ విదేశాల్లో సమయం గడుపుతోంది.సామాజిక మాధ్యమా ల్లో యాక్టివ్‌గా ఉంటూ రెగ్యులర్‌గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ పోస్టులు హాట్ హాట్ ఫొటోలు, వీడియోలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెడుతున్నాయి. ఇక శ్రియ ఫ్యాన్స్ కోసంమరో మంచిసర్‌ప్రైజ్ ఇప్పుడు శ్రియ మరోసారి స్పెషల్ సాంగ్‌లో కనిపించనుంది. ఈ సాంగ్ ఓ స్టార్ హీరో సినిమాలో ఉ ంటుందని సమాచారం ఆ హీరో ఎవరంటే తమిళ్ టాప్ హీరో సూర్య సూర్య ప్రస్తుతం "రెట్రో" అనే సినిమాలో నటిస్తున్నారు ఈ చిత్రం యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాలో శ్రియ స్పెషల్ సాంగ్‌లో నటిస్తుందని తెలుస్తోంది . ప్రేమికుల రోజు ఫిబ్రవరి 14న ఈ సాంగ్ విడుదల కానుంది త్వరలోనే ఈ విషయంపై క్లారిటీ రానుంది సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో మే నెలలో విడుదల కానుంది.

# తండేల్ టికెట్ రేట్లకు పెంపుకు అనుమతి





నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న చిత్రం తండేల్. ఈ చిత్రానికి టికెట్ రేట్లు పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సింగిల్ స్క్రీన్ లలో ఒక్కొక్క టికెట్ మీద 50 రూపాయలు, మల్టీప్లెక్స్ లలో ఒక్కొక్క టికెట్ పైన 75 రూపాయలు పెంచుకునే సౌలభ్యం కలిగించింది. ఇక సినిమా రిలీజ్ అయిన వారం రోజులు వరకు ఈ రేట్లు పెంచి అమ్ముకునే సౌలభ్యాన్ని కల్పించింది. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొంతమంది మత్స్యకారులు చేపల వేట కోసం అనుకోకుండా పాకిస్తాన్ జలాల్లోకి ఎంటర్ అయ్యారు. వెంటనే వారిని పాకిస్తాన్ నేవీ అదుపులోకి తీసుకుని జైల్లో పెట్టింది. అదే ప్రాంతానికి చెందిన కార్తిక్ అనే యువకుడు వారిలో కొన్ని కథలను ఆధారంగా చేసుకుని ఒక సినిమా కథగా రూపొందించారు. భారీ బడ్జెట్ తో ఈ సినిమాని తెరకెక్కించారు. గీత ఆర్ట్స్ 2 బ్యానర్ లో తెరకెక్కబోతున్న ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది.

# కుంభమేళాలో టాలీవుడ్ లక్కీ చార్మ్..



'జీవితంలో విశాలతను మనం కళ్లారా చూసినప్పుడు దానికి మించింది మరోకటి లేదు అనిపిస్తుంది. అనంతమైన స్ఫూర్తి కోసం నా సంస్కృతిని నేను ఎంతో ఆదరిస్తాను. మహా కుంభ మేళాలో భాగంగా గంగా నదిలో పవిత్రమైన స్నానం చేస్తున్నప్పుడు నా మనసు మరింత తేలికపడింది' ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. సామాన్యులతో పాటు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు ఇక్కడకు తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ప్రధానంగా సినీ పరిశ్రమకు చెందిన నటీ, నటులు కుంభ మేళాలో సందడి చేస్తున్న ఫోటోలు, వీడియోలో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా క్రేజీ టాలీవుడ్ హీరోయిన్ సంయుక్త మీనన్ త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం స్నానం ఆచరించింది. ఈ ఫోటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. 'జీవితంలో విశాలతను మనం కళ్లారా చూసినప్పుడు దానికి మించింది మరోకటి లేదు అనిపిస్తుంది. అనంతమైన స్ఫూర్తి కోసం నా సంస్కృతిని నేను ఎంతో ఆదరిస్తాను. మహా కుంభ మేళాలో భాగంగా గంగా నదిలో పవిత్రమైన స్నానం చేస్తున్నప్పుడు నా మనసు మరింత తేలికపడింది' అంటూ రాసుకొచ్చింది

# రివేంజ్ డ్రామా నేపథ్యంలో.. కోబలి




రవిప్రకాశ్ అనేది తెలుగు సినీ పరిశ్రమలో గత కొన్ని సంవత్సరా లుగా మంచి గుర్తింపు సంపాదించిన పేరు.తన సత్తా మరియు ప్రత్యేకమైన నటనతో ప్రేక్షకులను మెప్పించిన ఈ నటుడు ఇప్పుడు ప్రధాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్"కోబలి"తో కొత్త అప్‌డేట్‌ను అందించాడు. రేవంత్ లెవక దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్, మొత్తం 8 ఎపిసోడ్‌లుగా స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ,మరాఠీ, బెంగాలీ భాషల్లో కూడా అందుబాటులో ఉంది.ఇప్పుడు, ఈ రివెంజ్ డ్రామా ఎలా ఉందో తెలుసుకుందాం. ఆంధ్ర–తెలంగాణ సరిహద్దులో ఉ న్న "ముళ్లకట్ట" గ్రామం మన కథకు ప్రేరణగా ఉంది. ఈ గ్రామంలో సాంబయ్య కుటుంబం అనేది ప్రధానంగా ఉంటుంది.సాంబయ్యకి ముగ్గురు కొడుకులు: గోపీ, శీను (రవిప్రకాశ్), మరియు రాము. సాంబయ్య నాటుసారా తీసుకుని డబ్బు కోబలి సంపాదిస్తుంటాడు. గోపీ వివాహం చేస్తే శీను మెకానిక్‌గా జీవించడమే కాకుండా కుటుంబాన్ని చూసుకుంటాడు. గోపీ సుజాతను రెండవ వివాహం చేసుకుని, ఆమెతో వెంకటాపురంలో ఉంటాడు. అయితే సుజాత కుటుంబం, గోపీ ఆస్తులను పంచుకోవడంపై పథకం వేస్తుంది.దీంతో కృష్ణాపురంలో గంజాయి వ్యాపారం కూడా మొదలవుతుంది. ఈ సమయంలో సుజాత చనిపోతుంది, రమణ అనే గ్యాంగ్ కూడా ప్రవేశిస్తుంది.సీను గాయపడుతాడు, కానీ రమణ కుటుంబంపై దాడి చేస్తాడు.గ్రామీణ నేపథ్యం, ఊరిలో పాత తరహా కుటుంబ వ్యవహారాలు,అక్రమ సంబంధాలు, పగలు, ప్రతీకారాలు ఈ సిరీస్‌లో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. దర్శకుడు ఈ కథను వాస్తవానికి దగ్గరగా చూపించాడు. మూడు అన్నదమ్ముల మధ్య జరిగే సంఘటనలు, ఆ పక్కన ఉన్న రాజకీయాలు, అవినీతి, మరియు భావోద్వేగాలను మనం అనుభవించగలుగుతాం.ఈ సిరీస్‌లో యాక్షన్, ఎమోషన్, సస్పెన్స్ భలే మిళితమై ఉన్నాయి. పలు అంశాలను చాలా కాస్త క్లారిటీతో చూపించినట్లు చెప్పొచ్చు. కానీ మొదటి రెండు ఎపిసోడ్స్‌లో కథ మొత్తం అర్థం కాకుండా ఉంటుంది మూడో ఎపిసోడ్ నుండి అనుకున్న దిశలో వస్తుంది.కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం అన్నీ రేవంత్ లెవక దేనికి తగిన విధంగా తీర్చిదిద్దారు రోహిత్ బాచు కెమెరా వర్క్ గ్రామీణ నేపథ్యంలో అద్భుతంగా చూపించాడు. గౌరహరి నేపథ్య సంగీతం కూడా అదనపు ఆకర్షణగా నిలిచింది.ఎడిటింగ్, ఫైట్స్, ఛేజింగ్ సీన్లు అన్ని బాగానే ఉన్నాయి. కొన్ని డైలాగ్స్ మెరుగుపర్చితే మరింత ఆసక్తికరంగా ఉ ంటాయి.సమర్థంగా నటించిన రవిప్రకాశ్, శ్యామల మరియు మిగతా టీమ్ వారికి ఒక మంచి ప్రదర్శన ఇచ్చారు. చివరగా, "కోబలి" చాలా సస్పెన్స్‌తో కూడిన రివెంజ్ డ్రామాగా నిలుస్తుంది.

# చిరంజీవి సినిమాల్లో రజినీకాంత్ కి బాగా నచ్చిన సినిమా ఏంటో తెలుసా..?



తెలుగు సినిమా ఇండస్ట్రీలో దాదాపు 50 సంవత్సరాల నుంచి మెగాస్టార్ గా గుర్తింపును సంపాదించుకుని ఇండస్ట్రీకి ఎనలేని సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక హీరో మెగాస్టార్ చిరంజీవి... ఆయన చేయని పాత్ర లేదు, ఆయన పొందని అవార్డు లేదు...క్యారెక్టర్ ఏదైనా, పాత్ర ఎలాంటిదైనా ప్రతి వేషం లో తన మార్క్ చూపిస్తూ ఉంటాడు... ఇండస్ట్రీ కి ఎంతో సేవ చేశాడు. ఆయన చేసిన ప్రతి సినిమా ఇండస్ట్రీలో మంచి గుర్తింపును సంపాదించుకోవడమే కాకుండా ఆయనకంటూ ఒక ఐడెంటిటిని క్రియేట్ చేసి పెట్టాయి. ప్రతి సినిమా విషయంలో చిరంజీవి చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగుతూ ఉంటాడు. అలాగే దర్శకులను ఎంపిక చేసే విషయంలో కూడా ఆయన చాలా ఆచితూచి వ్యవహరిస్తూ ఉంటాడు మొత్తానికైతే చిరంజీవి లాంటి స్టార్ హీరోతో పని చేయాలని ప్రతి ఒక్క దర్శకుడికి ఉంటుంది. కానీ అందరికీ ఆ అవకాశం అయితే లభించదు. కొంతమందికి మాత్రమే ఆయనతో సినిమాలు చేసే అవకాశం వస్తుంది. ఇక ఆ అవకాశం వచ్చినప్పుడు వాళ్ళని వాళ్ళు ప్రూవ్ చేసుకుంటూ ముందుకు సాగుతూ ఉంటారు. మరి ఏది ఏమైనా కూడా తెలుగు సినిమా ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవికి చాలా గొప్ప గుర్తింపైతే ఉందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఇక ఏది ఏమైనా కూడా చిరంజీవితో పాటు తమిళ్ సినిమా ఇండస్ట్రీలో సూపర్ స్టార్ గా గుర్తింపును సంపాదించుకున్న రజినీకాంత్ కూడా తెలుగులో మంచి ఇమేజ్ అయితే సంపాదించుకున్నాడు. మన తెలుగు హీరోలకి ఎలాంటి గుర్తింపు అయితే ఉంటుందో రజినీకాంత్ కి కూడా అలాంటి గుర్తింపు అయితే వచ్చింది. ఇక మనవాళ్లు అతన్ని ఓన్ చేసుకొని అతని సినిమాల కోసం ఎదురుచూడమే కాకుండా ఆయన సినిమా వస్తుందంటే మన స్టార్ హీరోలు సైతం భయపడే రేంజ్ కి ఆయన ఎదగడం అనేది నిజంగా చాలా గొప్ప విషయమనే చెప్పాలి. ఇక ఇదిలా ఉంటే చిరంజీవి రజనీకాంత్ ఇద్దరు చాలా మంచి ఫ్రెండ్స్ అనే విషయం మనందరికి తెలిసిందే. మరి వీళ్ళిద్దరూ కలిసి కెరీర్ మొదట్లో కొన్ని సినిమాల్లో కూడా నటించారు.ఇక ఏది ఏమైనా కూడా రజినీకాంత్ కి చిరంజీవి నటించిన సినిమాల్లో 'ఇంద్ర' సినిమా అంటే చాలా ఇష్టమట. ఆ సినిమాలో చిరంజీవి రెండు షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లలో నటించడం తనకు చాలా బాగా అనిపించిందట. ఆయన చేసిన భాషా సినిమా మాదిరిగానే ఇంద్ర సినిమా కూడా అదే స్క్రీన్ ప్లే తో సాగే ఈ సినిమాలో చిరంజీవి అద్భుతంగా నటించాడు. ఫ్యాక్షనిస్టుగా అదరగొట్టాడు అంటూ అప్పట్లో రజినీకాంత్ ఇంద్ర సినిమా గురించి చాలా గొప్పగా చెప్పాడు. ఇక అలాగే చిరంజీవి సినిమాల్లో ఆయనకు ఇంద్ర సినిమా ది బెస్ట్ సినిమా అంటూ ప్రశంసించడం గొప్ప విషయం. మరి ఏది ఏమైనా కూడా ఈ ఇద్దరు స్టార్ హీరోలు సైతం ఇప్పుడు పాన్ ఇండియాలో సూపర్ సక్సెస్ లను సాధిస్తూ ముందుకు సాగుతూ ఉండడం విశేషం. ఇక రజినీకాంత్ అయితే జైలర్ 2 సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించడానికి మన ముందుకు రాబోతున్నాడు. ఇక చిరంజీవి సైతం విశ్వంభర అనే సినిమాతో సమ్మర్ కానుకగా ప్రేక్షకులు ముందుకు వచ్చి మనల్ని మెప్పించడానికి తీవ్రమైన కసరత్తులు చేస్తున్నట్టుగా తెలుస్తోంది.




EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.